క్లుప్తంగా

మూడోసారి అవకాశం ఇవ్వడం సంతోషం

ఎమ్మెల్యే యాదయ్యకు అభినందనలు



శుభాకాంక్షలు తెలుపుతున్న రాఘవేందర్‌రెడ్డి

శంకర్‌పల్లి: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మూడోసారి ఎమ్మెల్యేగా టికెట్టు ప్రకటించడం ఎంతో సంతోషకరమని శంకర్‌పల్లి బీఆర్‌ఎస్‌ ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే యాదయ్య నిరంతరం కృషి చేయడం సంతోషకరమన్నారు. మరో సారి అవకాశం కల్పించడంతో నియోజక వర్గంలో మిగిలిన పనులతో పాటు మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాలింగపురం సర్పంచ్‌ మాణిక్యరెడ్డి, శేఖర్‌, రవిందర్‌రెడ్డి, దయాకర్‌, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఎనికేపల్లి గ్రామస్తులు

మొయినాబాద్‌: పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎనికేపల్లి గ్రామస్తులు తహసీల్దార్‌ కార్యాలయంలో సీనియర్‌ అసిస్టెంట్‌ సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ డప్పు ఆనంద్‌ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎనికేపల్లి గ్రామంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో మహేశ్‌, రఘుగౌడ్‌, రమేష్‌, పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి

పెద్దవేడు సర్పంచ్‌ శ్రీనివాస్‌గౌడ్‌



రోడ్డు వేయిస్తున్న సర్పంచ్‌ శ్రీనివాస్‌గౌడ్‌

షాబాద్‌: గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పెద్దవేడు సర్పంచ్‌ శ్రీనివాస్‌గౌడ్‌ పేర్కొన్నారు. మంగళవారం పెద్దవేడు గ్రామంలో రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు దారిలేకపోవడంతో సర్పంచ్‌ తన సొంతంగా రూ.1లక్ష వెచ్చించి రోడ్డు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ దారిగుండా గుంతలు ఎక్కువగా ఉండడంతో రైతుల సూచనల మేరకు రోడ్డు వేయించానన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాని ఆయన తెలిపారు. మురుగుకాల్వలు, సీసీ రోడ్లు, మెటల్‌ రోడ్లు, తాగునీటి సమస్య, మురుగుకాల్వలు, వీధిదీపాలు సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు, సూర్యకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్యగౌడ్‌, వెంకటస్వామిగౌడ్‌, మహేందర్‌, నర్సింహులు, కృష్ణగౌడ్‌, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

డాక్టర్‌ చంద్రశేఖర్‌రెడ్డి



టీకా వేస్తున్న డాక్టర్‌ చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్‌: పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని రేగడిదోస్వాడ డాక్టర్‌ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొమరబండ గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సకాలంలో పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకుంటే మంచి లాభాలు వస్తాయన్నారు. పాడి పశువుల ఆరోగ్యంపట్ల తగిన జాగ్రత్తలు, డాక్టర్ల సలహాలు తప్పకుండా పాటించాలన్నారు. సర్పంచ్‌ ఏశాల చంద్రశేఖర్‌, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

కడ్తాల్‌: ముద్వీన్‌ గ్రామంలో అనారోగ్య సమస్యలతో యాదయ్య, పెద్దయ్యలు మృతి చెందారు. మృతుల కుటుంబాలను మంగళవారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్‌ ట్రస్ట్‌ ద్వారా రూ.5 వేలు, రూ.10 వేలు అందజేశారు. సర్పంచ్‌ యాదయ్య, బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు రాజు, సింగిల్‌విండో డైరెక్టర్‌ వెంకటయ్య, మహేందర్‌, పాల్గొన్నారు.

పశువుల్లో కృత్రిమ గర్భధారణ



బొబ్బిలిగ్రామంలో పశువులకు కృత్రిమ గర్భధారణ చేస్తున్న డాక్టర్‌ చంద్రశేఖర్‌రెడ్డి (ఫైల్‌)

రైతులకు ప్రయోజనం

- ఎదను గుర్తించి పశు వైద్యులను సంప్రదించాలి
- అందుబాటులో ఇంజక్షన్లు , మందులు

షాబాద్‌: ఎదకు వచ్చిన ఆవుల్లో 12 నుంచి 14 గంటల మధ్య గర్భధారణ చేస్తారు. ఇలా చేస్తే పశువుల్లో ఎదను నిలపొచ్చు. లేదంటే మళ్లీ 21 రోజులు దాటాల్సిందే. అందుకే కృత్రిమ గర్భధారణ చేయించాలి. ఆంబోతులు, దున్నలతో గర్భధారణ చేయిస్తే వాటి రోగాలు పశువులకు వచ్చే అవకాశం ఉంది.

ఎదను గుర్తించాలి..

ఆవులు ఏడాది పొడవునా ఎదకు వస్తాయి. గేదెలు ఆగస్టు నుంచి మార్చి వరకు ఎక్కువగా వస్తాయి. సంకరజాతి ఆవులు, ముర్రాజాతి గెదేలు, దేశవాలీ ఆవులు, గెదేలు 20 నుంచి 25 రోజుల్లో ఎదకు వస్తాయి. యుక్త వయస్సుకు వచ్చిన పశువు అండాశయంలో ఉత్పత్తి అయిన హార్మోన్ల ప్రభావం(తీగెలు కారడం) వల్ల ఎద లక్షణాలను వ్యక్తం చేస్తుంది. పశువులను జాగ్రత్తగా గమనిస్తే ఎద లక్షణాలను సులువుగా గుర్తించొచ్చు. ఆవుల్లో ఎదకాలం 18 నుంచి 24 గంటలు ఉంటుంది. గెదేకు 24 నుంచి 36 గంటల పాటు ఉంటుంది. ఎద కాలాన్ని మూడు రకాలుగా విభజించొచ్చు. మొదటి ఆరంభ దశ ఆరుగంటలు, మధ్య దశ 7నుంచి 16 గంటలు, చివరి దశ 17నుంచి 24 గంటలు, మూడో దశలో అండం విడుదలై వీర్యకణాలతో కలిసి ఫలదీకరణ చెందుతుంది.

లక్షణాలు..

ఎద తొలి దశలో పశువు మంద నుంచి వేరుపడి చికాకుగా ఉంటుంది. మధ్య దశలో ఇతర పశువులతో కలిసి ఉంటుంది. రంకెలేస్తుంటుంది. ప్రవర్తనలో మార్పు ఉండదు, అరుస్తుంది. కచ్చ ఉబ్బి ఉంటుంది. ఆకలి మందగిస్తుంది. మేయకుండా తిరగడానికే ప్రాధాన్యం ఇస్తుంది. పాల దిగుబడి కూడా తగ్గిస్తుంది. ఇతర పశువులను నాకుతుంది. ఇలాంటి పశువులను రైతులు గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలి. కొన్ని పశువుల్లో మూగ ఎదలు ఉంటాయి. వీటిని రైతులు గమనించి వైద్యుల సలహాలు తీసుకోవాలి.

అందుబాటులో మందులు..

పశువైద్యశాలలో కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఎదకు వచ్చిన ఆవులు, గెదేలను పశు వైద్యశాలలకు తీసుకెళ్లి ఇంజక్షన్లు చేయించాలి. పశువులు ఈనిన రెండు నెలలకే ఎదకు వస్తుంటాయి. అలాంటప్పుడు ఎద ఇంజక్షన్లు వేయిస్తే ప్రయోజనం ఉంటుంది. ఎదకు రావడానికి ఇంజక్షన్‌తో పాటు టాబ్లెట్‌లు కూడా ఉన్నాయి. ప్రసవం తర్వాత రెండో సారి ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణ చేయించుకుంటే ఏడాదికి మరో దూడకు జన్మనిస్తుంది. ఇలా చేయడంతో పాల దిగుబడికి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

అనువైన సమయం..



ఆగస్టు, సెప్టెంబర్‌ నెలలు పశువులు ఎదకు వచ్చే అనువైన సమయం, ఈ నెలల్లో రైతులు పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించాలి. తద్వారా పశువుల్లో సుఖవ్యాధులు నియంత్రణలోకి వస్తాయి. అంతేకాకుండా మేలుజాతి పశు సంపద ఉత్పత్తికి అవకాశం ఉంటుంది. గెదేలు, ఆవుల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పాల దిగుబడి అధికంగా ఉంటుంది.

– డాక్టర్‌ చంద్రశేఖర్‌రెడి, పశువైద్యాధికారి, రేగడిదోస్వాడ

ఇంటింటికీ సంక్షేమ పథకాలు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌

కేశంపేట: బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ అన్నారు. బైర్కాన్‌పల్లి, సంగెం, కేశంపేట, నిర్దవెల్లి, పోమాల్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగాలంటే మళ్లీ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్గనమోని రవీందర్‌ యాదవ్‌, సర్పంచులు తలసాని వెంకట్‌రెడ్డి, నవీన్‌కుమార్‌, ఆంజనేయులు, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, పీఏసీఎస్‌ చైర్మెన్‌ జగదీశ్వర్‌గౌడ్‌, మాజీ జెడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, షాద్‌నగర్‌ మార్కెట్‌ కమిటీ మాజీ వైస్‌ చైర్మెన్‌ వర్కాల లక్ష్మీనారాయణగౌడ్‌, అంజిరెడ్డి, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను చిన్న చూపు చూడడం తగదు

జిల్లా అధ్యక్షుడు తుమ్మల గోపాల్‌

షాద్‌నగర్‌: సీఎం కేసీఆర్‌ ముదిరాజ్‌ కులస్తులను చిన్న చూపు చూడటం బాధాకరమని సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మల గోపాల్‌ అన్నారు. మంగళవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ముదిరాజ్‌లు కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యమ సమయంలో ఎంతో మంది అమరులయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయితే తాము మరింత అభివృద్ధి చెందుతామని భావించామన్నారు. తమ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్‌ మోసం చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో ఒక్క ముదిరాజ్‌ అభ్యర్థికి కూడా స్థానం కల్పించలేదన్నారు. ఈ సమావేశంలో మంగ వెంకటేశ్‌, చెక్కల శ్రీశైలం, బాల్‌రాజ్‌, ప్రశాంత్‌, బుడ్డ నర్సింహ్మా, సతీశ్‌, యాదగిరి, నలమోని శ్రీధర్‌, తుపాకుల శేఖర్‌, మన్నె శేఖర్‌, భిక్షపతి, జంగయ్య, శ్రీశైలం, యాదయ్య, రాజేష్‌, నర్సింలు, వెంకటేష్‌, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: ఇటీవల విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటనలో ముదిరాజ్‌ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించకుండా సీఎం కేసీఆర్‌ అన్యాయం చేశాడని ముదిరాజ్‌ సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తూరు పట్టణంలో మంగళవారం సంఘం నేతలు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దాదాపు 60లక్షలకు పైగా ముదిరాజ్‌లు ఉన్నప్పటికీ వారికి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వక పోవడం దారుణమన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించాలని వారు డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో వీరమోని దేవేందర్‌ముదిరాజ్‌, శ్రావణ్‌, బాల్‌రాజు, నర్సింహ్మ, శివకుమార్‌, మహేందర్‌ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుమ్మల గోపాల్‌

బీజేపీతోనే అందరికీ న్యాయం



చీరలు పంపిణీ చేస్తున్న విష్ణువర్ధన్‌ రెడ్డి

పాలమూరు విష్ణువర్ధన్‌ రెడ్డి

కొందుర్గు: బీజేపీ అధికారంలోకొస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని పాలమూరు చారిట్రబుల్‌ ట్రస్ట్‌ చైర్మన్‌ విష్ణువర్ధన్‌ రెడ్డి అన్నారు. రాఖీ కానుకలో భాగంగా మంగళవారం కొందుర్గులో పర్యటించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పాలమూరు చారిట్రబుల్‌ ట్రస్ట్‌ ద్వారా మూడేళ్లుగా షాద్‌నగర్‌ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానన్నారు. కరోన సమయంలో కరోన కిట్లు ఇచ్చినట్లు గుర్తుచేశారు. యువకులు ప్రమాదాల బారిన పడకుండా ఉచితంగా డ్రైవింగ్‌ లైసెన్సులు, హెల్మెట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. పేదలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీశైలం, లక్ష్మయ్యగౌడ్‌, ప్రభులింగం, శంకర్‌, సత్యనారాయణ, అశోక్‌, అంజయ్య, శ్రీకాంత్‌ పాల్గొన్నారు.

నేడు బీసీబంధు చెక్కుల పంపిణీ

షాద్‌నగర్‌: బీసీ బంధు పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వినయ్‌కుమార్‌ తెలిపారు. పట్టణంలోని కింగ్‌ ప్యాలెస్‌ ఫంక్షన్‌ హాల్లో ఉదయం10గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ హాజరుకానున్నారు. ఆయన చేతుల మీదుగా నియోజకవర్గంలో 300 మందికి ఈ పథకం కింద చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు హాజరు కావాలని ఆయన కోరారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

కొత్తూరు: ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్‌ రాష్ట్ర కమిటీ సభ్యుడు రఘుపాల్‌ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌ చేశారు. అక్రమ డిప్యూటేషన్ల పేరుతో ప్రభుత్వం ఉపాధ్యాయులను ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు సర్దుబాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధానంతో కొత్తూరు మండంలోని ఆయా పాఠశాలల్లో సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించాల్సిన పాలకులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది



ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తున్న విజయ్‌కుమార్‌

కొందుర్గు: ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్‌ విజయ్‌కుమార్‌ సూచించారు. మంగళవారం జిల్లేడ్‌చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎంల ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. తమకు నచ్చిన నాయకుడికి ఓటువేయాలని సూచించారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి



పాఠశాలకు బెంచీలను అందజేసిన మాజీ ఎంపీ వివేక్‌ వెంకటస్వామి

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్‌ వెంకటస్వామి

యాచారం: విద్యార్థులకు పాఠశాల స్థాయి ఎంతో విలువైందని, ఉన్నత లక్ష్యంతో చదివి గొప్పవ్యక్తులు కావాలని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్‌ వెంకటస్వామి అన్నారు. వంశీ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలకు 100 బెంచీలు, యాచారంలోని చిరువ్యాపారులకు 28 తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే గొప్ప వ్యక్తులయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. పాలకులు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి కృషి చేయాలని సూచించారు. విద్యపై ఎంత ఖర్చు పెడితే దేశాభివృద్ధి అంతే వేగంగా ముందుకు వెళ్తుందని చెప్పారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని చిరువ్యాపారులు ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. కార్యక్రమంలో యాచారం ఎంపీపీ సుకన్య, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి నర్సింహరెడ్డి, లచ్చిరెడ్డి, అంజయ్య యాదవ్‌, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌, నాయకులు యాదయ్య, జంగయ్య, రమేష్‌, విజయ్‌కుమార్‌, శ్రీధర్‌గౌడ్‌, రమేష్‌, నరేష్‌, నాగరాజు, గణేష్‌నాయక్‌, శ్రీనాథ్‌, దయాకర్‌ పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి చర్యలు

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ జయలక్ష్మి

కొందుర్గు: మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ జయలక్ష్మి అన్నారు. మంగళవారం కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్య రక్షణకు ప్రతీ వారం ఆరోగ్య మహిళా ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రానికి వచ్చిన మహిళలతో ఆమె మాట్లాడారు. వారికి తగిన ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. అక్కడ అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను డాక్టర్‌ జయలక్ష్మి పరిశీలించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళా వైద్యులే ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ అమ్రిత జోసెఫ్‌, డాక్టర్‌ తబుసుమ్‌, హెల్త్‌ ఎడ్యుకేటర్‌ శ్రీనివాసు, సూపర్‌వైజర్లు ప్రభులింగం, లుదియా, మెర్లిన్‌ పాల్గొన్నారు.



రోగులతో మాట్లాడుతున్న డాక్టర్‌ జయలక్ష్మి

జైపాల్‌యాదవ్‌ను కలిసిన నాయకులు

కడ్తాల్‌: కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి ఎమ్మెల్యే జైపాల్‌ యాదవ్‌ను ప్రకటించడంతో, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మినర్సింహరెడ్డి ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా, ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు జైపాల్‌యాదవ్‌ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ తిరుమల్‌రెడ్డి, సర్పంచ్‌ యాదిరెడ్డి, పవన్‌ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న లక్ష్మినర్సింహరెడ్డి, ప్రజాప్రతినిధులు

ఉచిత వైద్య శిబిరాలతో లబ్ధి

వైస్‌ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని నిరుపేదలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రముఖ రియలిస్టు ఎమిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల్లో ఎమిరెడ్డి మాధవరెడ్డి, భారతమ్మల దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు పాండురంగారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి , ఆమనగల్లు లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్‌ కిష్టమ్మతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణా ప్రాంతాల్లోనే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 612 మందికి దీర్ఘకాలిక, సాధారణ వ్యాధులతో పాటు, దంత, కీళ్ల నొప్పులు, ఆర్థో, కంటి, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణ, మురళీధర్‌, హరికాంత్‌, కల్కిదోనగుట్ట ఆలయ కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, కంటి వైద్యులు చంద్రశేఖర్‌, ఏఎంసీ చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పూర్తిగా మాఫీ చేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

మంచాల: ప్రభుత్వం రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసి రైతాంగానికి అండగా నిలవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రైతు సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కేవలం 2018 వరకు మాత్రమే రుణ మాఫీ చేయడం వల్ల ఉపయోగం లేదన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, నాయకులు జగన్‌, సుధాకర్‌, రామాచారి, యాదయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేస్తాం

- నేడు చేవెళ్లలో బీజేపీ సమ్మేళనం
- హాజరుకానున్న బండి సంజయ్‌, డాక్టర్‌ లక్ష్మణ్‌, జితేందర్‌రెడ్డి, వివేక్‌
- ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్‌



మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: రాష్ట్రంలో 19 ఎస్సీ నియోజకవర్గాల్లో బూత్‌స్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో పార్టీ ముందుకు వెళ్తుందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్‌ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల మండలకేంద్రంలోని సీహెచ్‌ఆర్‌ గార్డెన్‌లో జరగబోయే నియోజకవర్గస్థాయి బూత్‌సమ్మేళన ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. బీజేపీ జాతీయవాద పార్టీ అన్ని కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు దేశంకోసం పనిచేయాలనే సిద్ధాంతంతో పనిచేస్తోందన్నారు. ప్రతిపక్షపార్టీలు బీజేపీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బూత్‌స్థాయిలో పనిచేస్తున్న పార్టీ శ్రేణులను వచ్చే ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు ఈ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క బూత్‌లో 31 మంది సభ్యులు ఉంటారని, మొత్తం 9వేల మంది వారే అవుతారని చెప్పారు. వీరిలో కనీసం 7వేలకుపైగా పార్టీ శ్రేణులు హాజరయ్యి బీజేపీ బలం నిరూపిస్తారని చెప్పారు. చేవెళ్ల మండలకేంద్రంలోని అంబేడ్కర్‌ చౌరస్తానుంచి సమ్మేళనానికి వచ్చే శ్రేణులతో ర్యాలీ నిర్వహించి సీహెచ్‌ఆర్‌ గార్డెన్‌లో ఉదయం 10–30గంటలకు సమావేశం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు బండి సంజయ్‌, డాక్టర్‌ కె.లక్ష్మణ్‌, జాతీయ ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లు ఏపీ జితేందర్‌రెడ్డి, వివేక్‌ వెంకటస్వామిలు తదితరులు హాజరవుతారని చెప్పారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాశ్‌, రమేష్‌, ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, ఏబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్‌, శ్రీపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌, అభి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.